# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని), మే 01 :** మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన 2.5 లక్షల విలువ గల మొబైల్ క్యాంటీన్, మార్కెట్ ఏరియాలో 5 లక్షల విలువగల నైనిక నైటీస్ ఫ్యాషన్ వేర్ మ్యాచింగ్ సెంటర్ మంత్రి ప్రారంభించారు. పాత పాల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలం పరిశీలించారు.మొబైల్ క్యాంటీన్ ప్రారంభించిన -2లో


19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 02 మే 2025 పేజీలు : 8

# కాసులిస్తేనే కదులుతున్న ఫైళ్లు








- ప్రతి పనికి ఓ రేటు... రాజ్యమేలుతున్న అవినీతి
- ఆన్ లైన్‌లో ఇవ్వాల్సిన సర్టిఫికెట్లు ఆఫ్లైన్లో జారీ చేస్తున్న వైనం
- తహసీల్ కార్యాలయాల్లో పనికి వెళ్లాలంటే జంకుతున్న ప్రజలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 1:** రెవెన్యూ శాఖలో అవినీతి రాజ్యమేలుతోంది. ఏ చిన్నపని కోసం వెళ్లినా పైసా లేనిదే ఫైల్ ముట్టుకోవడం లేదు. లంచం ఇచ్చుకోలేని వారు వస్తే చెప్పులు అరిగే వరకు తిరిగినా పని అవుతుందనే గ్యారెంటీ లేదు. జిల్లాలోని ఉన్నతాధికారులు పారదర్శకతకు పెద్దపీట వేస్తున్న అది మండలాల స్థాయికి వచ్చే వరకు ఆచరణకు నోచుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. జిల్లాలోని జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, రాయికల్, కోరుట్ల, మెట్పల్లి మండలాల్లోని తహసీల్ కార్యాలయాల్లో అవినీతి పెచ్చుమీరిందనే విమర్శలున్నాయి. పెద్ద మండలాల్లో పని చేస్తున్న తహసీల్దార్లు ఏకంగా పలు పనులకు వచ్చే వారి వద్ద చేతులు చాపుతున్నట్లు విమర్శలున్నాయి. జిల్లాలో గత ఎన్నికల కోడ్ సమయంలో ఇతర జిల్లాల నుండి వచ్చిన తహసీల్దార్లు వారు గతంలో పని -2లో

# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

- శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాత్రి సమయాలలో కూడా ప్రత్యేక బృందాలతో విజిబుల్ పొలిసింగ్
- రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 1:** నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాత్రి సమయాలో కూడా ప్రత్యేక బృందాలతో విజిబుల్ పొలిసింగ్ నిర్వహిస్తున్నామని,రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అధ్యక్షతన నేరాల సమీక్ష సమావేశం -2లో

# సామాజిక న్యాయం చేసేందుకే రిజర్వేషన్లు

- కులగణన చేపట్టాడాన్ని స్వాగతిస్తున్నాం
- ప్రభుత్వ విప్ లక్ష్మణ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి
- రాహుల్, ఖర్గే, సిఎం, పీసీసీ చీఫ్ చిత్రపటాలకు జగిత్యాలలో పాలాభిషేకం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 1 :** సామాజిక న్యాయం చేసేందుకే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రవేశ పెట్టిన రిజర్వేషన్స్ తోనే నిమ్న వర్గాలు ఫలాలు పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే, డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి, తాజా మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి లు అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గత ఎన్నికల ప్రణాళికలో కుల గణన చేపడుతామని హామీ ఇవ్వడం తోపాటు కుల గణన చేపట్టాలనే రాహుల్ గాంధీ డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి కుల గణన చేపడుతామని ప్రకటించడం పై హర్షం 2లో

## మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి....**మంత్రి అధికారులతో కలిసి టిఫిన్ చేసి చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం ద్వారా 10 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు.మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు.మంథని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి జాబితాలో 410 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, ఇండ్ల స్థలం లేని వారికి కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వ స్థలం గుర్తించే కార్యక్రమం కలెక్టర్, ఆర్డిఓ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ప్రజలు ఓపికతో ఉండాలని ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద క్యాంటీన్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి వివిధ అంశాలలో మహిళలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం చేసేందుకే రిజర్వేషన్లు

**మొదటి పేజీ తరువాయి....** వ్యక్తం చేస్తున్నామన్నారు.,కుల గణన తోనే ఆర్థికంగా,సామాజికంగా వెనకబడిన వారికి జనాభా వివరాలు వెల్లడవుతాయని చెప్పారు.సమాజంలోని నిరుపేద వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కులగనన అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చిం దనీ,జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ మేరకు జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ విధిలేని పరి స్థితుల్లో కులగన చేపట్టాలని ముందుకు రావడం జరిగిందని తెలిపారు.,కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే నిబంధనలను సవరించి ప్రస్తుతం బలహీన వర్గాలకు అమలు చేస్తున్న 29 శాతం రిజర్వేషన్ల స్థానంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేశారు.,విద్యా ఉద్యోగ అవకాశాలు కేవలం ప్రభుత్వ కార్యాలయాలోనే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో సైతం అమలు చేయాలని,ప్రైవేట్ పాఠశాలల్లో సైతం రిజర్వేషన్లు అమలయ్యేలా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి గాజంగి నందయ్యా, కళ్లెపెల్లి దుర్గయ్య,బండ శంకర్, గాజుల రాజేందర్,బీరం రాజేష్,మన్సూర్ అలీ, నేహాల్, అల్లాల రమేష్ రావు,పుప్పాల అశోక్,నక్క జీవన్, బారీ,గుండా మధు,పూర్ణ చందర్ రెడ్డి, గిరిధర్, రఘువిర్ గౌడ్, తోట నరేష్,గోపు రాజిరెడ్డి,ధ్యావర శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరగకుండా చూడాలి

**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 1:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామాల్లో పాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలి అని అలాగే, ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు, లారీ ట్రక్ సెట్ తప్పనిసరిగా ఎంట్రీ చేయాలన్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఎంత ధాన్యం వస్తుందనీ ఒక్కో లారీలో ఎన్ని బస్తాలు అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలి అని సూచించారు. ధాన్యం సెంటర్లలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, నీటి సదుపాయం, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో పనులు చేయాలన్నారు.

# కాసులిస్తేనే... కదులుతున్న ఫైళ్లు

**మొదటి పేజీ తరువాయి....** చేసిన జిల్లాలో కొందరిపై అవినీతి ఆరోపణలు, విజిలెన్స్ కేసులు, ఏసిబి కేసులు ఉన్న వారికి పెద్ద మండలాల్లో పోస్టింగ్లు రావడం రెవెన్యూ అధికారుల్లో కూడా చర్చానీయాంశంగా మారింది. లూప్ పోస్టుల్లో ఉండాల్సిన అధికారులు కీలక పదవుల్లో ఉండటం గమనార్హం. జిల్లా కేంద్రంలోని తహసీల్ కార్యాలయాల సిబ్బంది, అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రంలోని తహసీల్ కార్యాలయంతో పాటు రాయికల్, కోరుట్ల తహసీల్ కార్యాలయాల్లో ఏ పనికైనా చేతులు తడుపనిదే పని కావడం లేదనే విమర్శలున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కాని నాలా కన్వర్షన్, రిజిస్ట్రేషన్ ప్లాట్ బుకింగ్లు, ఈడబ్ల్యుసి, ఎఫ్ఎంసి ఇతర సర్టిఫికేట్ల జారీకి కూడా ప్రతి దానికి ఓ రేటు ఫిక్స్ చేసి ముక్కుపిండి వసూలు చేస్తున్నారనే విమర్శలున్నాయి.

**ఆన్ లైన్ లో ఉన్న.... ఆఫ్ లైన్ లో...**
పారదర్శకత కోసం ప్రభుత్వం ఆన్ లైన్ లో సేవలను ప్రవేశపెట్టిన జిల్లా కేంద్రంలోని తహసీల్ కార్యాలయాల్లో ఆన్లైన్ ద్వారా జారీ చేసే కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రం మ్యానువల్ గా నే జారీ చేయడం చూస్తే ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరు అవినీతి ఆరోపణలకు తావిస్తోంది. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తులు ఏవరైనా మరణిస్తే వారి కుటుంబసభ్యులు మీసేవా ద్వారా తమ కుటుంబ యజమానికి సంబంధించిన కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రానికి దరఖాస్తు చేస్తే తహసీల్ కార్యాలయాల్లో దరఖాస్తులను తిరస్కరించి, కార్యాలయాల్లో అధికారులు, సిబ్బందిని కలిసి తర్వాతనే వ్యవహారాన్ని చక్కదిద్దుకున్న తర్వాత మ్యానువల్గా కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రం జారీ చేయడం గమనార్హం. జిల్లా యంత్రాంగం జిల్లాలోని తహసీల్ కార్యాలయాల్లో జారీ చేస్తున్న కుటుంబసభ్యుల ధృవీకరణ సర్టిఫికేట్ల ఫైళ్లను పరిశీలిస్తే ఆన్ లైన్ లో కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనారులకు సంబంధించిన వారివి మాత్రమే జారీ చేసి మిగితా వారికి ఆఫ్లైన్లో సర్టిఫికేట్లు జారీ చేస్తున్న వ్యవహారం బయటపడే అవకాశం ఉంది. జిల్లా కేంద్రంలోని తహసీల్ కార్యాలయాలతో పాటు రాయికల్, కోరుట్ల తహసీల్ కార్యాలయాల్లో కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రంతో పాటు ఈబిసి సర్టిఫికేట్ల జారీ కోసం వెళ్లిన దరఖాస్తుదారుల నుండి రూ.3వేల నుండి 5వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. పలువురు తహసీల్దార్లు నేరుగా తమ చాంబర్లో డబ్బులు తీసుకోవడం విశేషం.

**బర్త్ సర్టిఫికేట్లలో కూడా ఇదే తంతు...**
జనన ధృవీకరణ పత్రాలు పొందిన వారు లేట్ రిజిస్ట్రేషన్ బర్త్ సర్టిఫికేట్ల కోసం జగిత్యాలతో పాటు వివిధ మండలాలలు, ఇతర గ్రామాల వారు తమ సంతానం జిల్లాలోని వివిధ ఆస్పత్రుల్లో జన్మించిన వారు ఇక్కడ దరఖాస్తు చేసుకుంటే డబ్బులు ముటజెప్పని వారికి, ఆయా మండలాల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పి కొర్రీలు పెడుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. నిబంధనల ప్రకారం ఎక్కడి వారైనా సరే జన్మించిన స్థలం, ప్రాంతంలోని తహసీల్ కార్యాలయం నుండే ధృవీకరణ పత్రం పొందాల్సి ఉండగా దరఖాస్తుదారులను ముప్పుతిప్పలు పెడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రుల్లో జన్మించిన వారికి ప్రభుత్వ ఆస్పత్రుల నుండి పత్రాలు తేవాలని కొర్రీలు పెడుతున్నట్లు పలువురు పేర్కొంటు న్నారు. జిల్లా కేంద్రంలోని తహసీల్ కార్యాలయాల్లో వందల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి.

**రిజిస్ట్రేషన్లో... పిఓబిలు పెండింగ్..**
రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రభుత్వం తహసీల్దార్లకు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అధికారాలు అప్పజెప్పి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను చేపట్టిన జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, రాయికల్, కోరుట్ల తహసీల్ కార్యాలయాల్లో రైతులు బయట నుండి స్లాట్ బుక్ చేసుకోని వెళితే తమ అనుమతి లేకుండా స్లాట్ బుక్ చేసుకున్నారనే కొర్రీలు పెట్టి స్లాట్లు రద్దు చేస్తున్నట్లు విమర్శలున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్, ఆఫీస్లోని ఆపరేటర్ ద్వారా అధికారులతో వ్యవహారం చక్కదిద్దుకున్నతర్వాతే బయట మీ సేవా నుండి కాకుండా తమ కార్యాలయంలోని ఆపరేటర్ ద్వారానే స్లాట్ బుక్ చేయాలని హుకుం జారీ చేస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. నాలా కన్వర్షన్ కు గుంటకు రూ.5 వేల నుండి 10వేలు ఇవ్వనిదే చేయడం లేదని, ఇవ్వనివారికి ఇరిగేషన్ శాఖ నుండి ధృవీకరణ పత్రం తేవాలని కొర్రీలు పెడుతున్నట్లు ఆరోపణలున్నాయి. అర్బన్, రూరల్ కార్యాలయాల్లో పిఓబిలు గత రెండేళ్ల నుండి పెండింగ్లో ఉండడం విశేషం. ఇటీవలే జిల్లా కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో పల్లికొండ అంజయ్య అనే రైతు పట్టాదార్ పాసుబుక్ కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత అధికారులు ముప్పుతిప్పలు పెట్టడంతో భూభారతి సదస్సులో జిల్లా కలెక్టర్, ఆర్డివోలకు తన గోడును వెల్లబోసుకున్నాడు. దీంతో తమపైనే ఫిర్యాదు చేస్తావా అంటూ సదరు రైతు దరఖాస్తును తిరస్కరించినట్లు తెల్సింది. ఇటీవలే ఓ మాజీ ఉప సర్పంచ్ ఓ తహసీల్దార్ అవినీతిపై ఏసిబికి ఫిర్యాదు చేస్తానని చెప్పడంతోనే తన సోదరుడే ఏసిబి డిఎస్పీ ఉన్నాడని బదులిచ్చినట్లు సమాచారం.

**ఆయన టార్గెట్ వివాదాస్పద భూములే.. లక్ష ల్లో వసూళ్లు... గ్రామానికి బినామి. ఓ గ్రామంలో సర్వే చేస్తే రూ.45వేల భోజనాల ఖర్చటా..?**

**సదరు అధికారిపై ఎమ్మెల్యే ఆగ్రహం?**
బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వేలల్లో (ధరణి ) పేరుతో కొత్త చట్టం తెచ్చినప్పటి నుండి కొందరు అవినీతి అధికారులకు అవధులు లేకుండా పోయాయి. గ్రామాల్లో ఇప్పటికి పాత పాస్బుక్కుల్లో భూమి ఉండి మోకాపై ఉన్నప్పటికి కొత్త పాస్ బుక్కులు గాని వారు కోకొల్లలు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల తర్వాత ఇటీవలేభూభారతి చట్టాన్ని అమలు చేస్తామని చెబుతున్నప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో భూభారతి చట్టం అమలు కాకపోవడంతో జగిత్యాల నియోజకవర్గంలోని ఓ మండల ముఖ్య అధికారి ఇదే అదనుగా భావిస్తూ వివాదస్పద భూములే టార్గెట్గా పెట్టుకొని మండలంలోని ఓ ప్రజాప్రతినిధిని బినామిగా పెట్టి ఆయన ద్వారా కోట్ల రూపాయాల భూములను టార్గెట్ చెసుకొని సమాచార హక్కు చట్టం పేరుతో సమాచారం సేకరిస్తూ అక్రమార్కులకు అట్టి భూములకు పట్టాలు చేస్తూ లక్షల్లో వసూళ్లకు తెరలేపినట్లు విశ్వసనీయ సమాచారం.మండలంలోని ఓ గ్రామంలో అసైన్మెంట్ భూమి ఎంజాయిమెంట్ సర్వే చేసిన సందర్భంగా అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్య నాయకుని గ్రామంలో సర్వే చేస్తే కేవలం భోజనాలకే రూ.45 వేలు ఖర్చు చేయించినట్లు ఆరోపణలున్నాయి. సదరు అధికారి సర్వే చేస్తే రైతుల నుండి వసూలు చేసింది ఎంతా.. ? పాల్గొన్నది ఎందరని, ఈ విషయం ఆ నోటాఈ నోటా బయటకు పొక్కడంతో భోజనాలకే ఇంత ఖర్చు జరిగితే సదరు అధికారి ఆ రైతుల వద్ద ఎంత మొత్తం వసూలు చేశారోనంటూ జిల్లాలోని అన్ని తహసీల్ కార్యాలయాల్లో అధికారులే సెటైర్లు వేసుకుంటున్నట్లు సమాచారం. ఈవిషయమై మండల ముఖ్య నాయకులు సదరు అధికారికి ఫోన్ చేసి ఆ సర్వే నంబర్లో పేద, మధ్యతరగతి ప్రజలు గజాల్లో భూములు కొనుగోలు చేస్తే ధరణి పుణ్యమా అని సంబంధం లేని వ్యక్తుల పేర్లు నమోదు కావడంతో అప్పట్లో పని చేసిన అధికారులు సర్వే చేసి అది వ్యవసాయ భూమి కాదని, ప్లాట్ల భూమి అని రిపోర్టు రాస్తే అట్టి భూమికి ఎలా పట్టాదార్ పాస్ బుక్ జారీ చేస్తారని నాయకులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే కూడా సదరు అధికారిని మందలించి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

## నేరాల నియంత్రణకు పటిష్టమైన...

**మొదటి పేజీ తరువాయి....** నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు, సి.ఐ లు వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి ఎస్ఐలు పాల్గొన్నారు.ఈ యొక్క సమావేశం లో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ కేస్ లపై పురోగతి, జిల్లా వ్యాప్తంగా నమోదైన తాజా నేరాల విశ్లేషణ, నేర నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సీసీటీవీ వ్యవస్థల ప్రాముఖ్యత మరియు వాటి నిర్వహణ,రాత్రి గస్తీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, మహిళల భద్రతపై,రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రగ్స్ మరియు అసాంఘిక కార్యకలాపాల పై తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పి గారు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రతను కాపాడేందుకు పోలీసులు నిరంతరం నిబద్ధతతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు చట్టలకు లోబడి బాధితులకు సత్వరమే న్యాయం అందించాలని, అదే విధంగా నమోదైన కేసులలో పారదర్శకంగా విచారణ జరిపి నిందితులకు శిక్షపడేలా చూసి బాధితులకు పోలీస్ పై నమ్మకం, భరోసా కలిగించే విధంగా విధులు నిర్వహించా లన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాటుపడుతూ ప్రజా జీవనానికి భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రాత్రి సమయాల్లో ప్రజలు మనపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేసి చోరీలను నియంత్రించాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఆ యొక్క నేర స్థలంలో తీసుకోవాల్సిన చర్యలు మరియు ఆ యొక్క నేరానికి సంబంధించిన క్లూస్ ను ఏ విధంగా సేకరించాలి అనే అంశాలపై డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ చే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గడిచిన ఏప్రిల్ నెలలో మూడు కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు మరొక కేసులో 10 సంవత్సరాలు జైలుశిక్ష విధించడంలో కృషిచేసిన పి.పి మల్లికార్జున్, అడిషనల్ పీ.పీ మల్లేశం ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంలో, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పిలు రఘు చంధర్, రాముల, ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీఖాన్, రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పె క్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు మరియు సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహా రెడ్డి, రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ ,మరియు ఎస్.ఐ లు, డీసీఆర్బీ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 139వ మే డే జెండా ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 01 :** పట్టణంలో 139వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘం టీవిఎస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ పాత బస్టాండ్ వెల్లుల రోడ్ లో భవననిర్మాణ కార్మిక సంఘాల తో ఏర్పాటు చేసిన జెండాను జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కార్మికులందరికి 139వ మేడే శుభాకాంక్షలు తెలిపారు. మేడే కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ జరుపుకునే కార్యక్రమం అన్నారు.ఎందరో కార్మికుల త్యాగాల ఫలితంగా మనకు 44 కార్మిక చట్టాలు అమలులోకి వస్తే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాటిని రద్దుచేసి కేవలం నాలుగు కార్మిక చట్టాలను అమలు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు.పూర్వ చట్టాల అమలుకై దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల ధర్నాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కార్మికులను కోరారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి 44 చట్టాలను అమలుపరిచే వరకు కార్మిక సంఘాలతో నిరంతరం ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాఅధ్యక్షుడు ఏశమేని గణేష్ సంఘం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్, 139వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ పొన్నాల ఎల్లేష్,జనగాం రమేష్, మాతంగి శ్రావణ్,చౌదరి శివకుమార్, కాతా వినయ్ ,మరంపల్లి రాజు, మహమ్మద్ హఫీజ్,ఒడ్నాల రాకేష్ జనగాం నర్సింహులు, ముజ్జు,ప్రశాంత్, భజరంగ్,దేవేందర్,రామచంద్రం, లంకరిషికేష్,మహంకలిరాజు,మాధవ్, కొడిచేర్ల దేవరాజం,కాత సంజీవ్, తిరుపతి,తుడి నాగరాజు,జమీల్, చిట్యాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలు ఉపయోగించుకుంటేనే లాభాలు



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి , మే 01 :** కార్మిక చట్టాల గూర్చి తెలుసుకుంటే ప్రయోజనం లేదని,వాటిని ఉపయోగించుకుంటేనే లాభాలు ఉంటాయి అని మెట్పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం మే డే, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇన్సూరెన్స్ గూర్చి, ప్రావిడెంట్ ఫండ్ గూర్చి మన దేశంలో అనేక చట్టాలు కార్మికులు మరియు ప్రజల కోసం సిద్ధంగా ఉన్నప్పటికీ,వాటిని సద్వినియోగం చేసికోవడానికి మనం చట్టప్రకారం నిబంధనలు సైతం పాటించాలని పేర్కొన్నారు.నిబంధనలు పాటించకుండా చట్టాల నుండి ప్రయోజనాల్ని పొందలేం అని అన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్,మగ్గిడి వెంకట నర్సయ్య, కోటగిరి వెంకటస్వామి,దయ్యా రాజారాం,గడ్డం శంకర్ రెడ్డి వివిధ కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రాందాస్ కార్యవర్గం సభ్యులు కట్టా నర్సాగౌడ్, ఓగులపు శేఖర్,అలాల సత్యనారాయణ, మన్నె గంగాధర్, గురిజెలా గోపి, గజభీంకార్ వెంకటేష్, కార్మిక కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ గణేష్, కార్మిక నాయకులు ఉస్మాన్, ఎఎస్సయ్ సత్యనారాయణ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ,కళాశాల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభని వెలికితీస్తా

**-ఇంపాక్ట్ ట్రైనర్ సతీష్ వైద్య**



**చురకలు విలేకరి ఎండపల్లి మే 01 :** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టర్ ఆదినారాయణ రెడ్డి (ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షులు ) మైండ్ సెట్ ఎక్స్ పార్ట్ ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 187 బ్యాచ్ లో విజయవంతంగా ట్రైనింగ్ ముగించుకొని అటెండెన్స్ , అసైన్మెంట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సతీష్ వైద్య ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ సందర్భంగా సతీష్ వైద్య మాట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం జరిగిందని అలాగే తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలలలో చదివే విద్యార్థిని,విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేటట్లు వారు మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు అలాగే వారికి కావలసిన స్కిల్స్ నేర్పిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధించాలని అనుకుంటున్నారో దానిపై చక్కటి అవగాహన కల్పించి వారిని ఉత్తమ విద్యార్థిని విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా తన వంతు కృషి చేస్తానని సతీష్ వైద్య తెలిపారు ఈ విజయానికి సహకారం అందించినటువంటి ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను,అది గురు టీం ఆది నారాయణరెడ్డి ,రాజేశ్వరి వడ్డమని నేషనల్ ట్రెజరర్,చక్రి ప్రో రీజనల్ ప్రెసిడెంట్, కోఆర్డినేటర్స్ భవాని , మెంటర్స్ బాలమణి ,జయమ్మ అలాగే నాకు ఇంపాక్ట్ ట్రైనింగ్ లో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

# వేసవికాల ఉచిత హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరం ప్రారంభం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 01 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట జెడ్ పి ఉన్నత పాఠశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ,జగిత్యాల జిల్లాయువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో హ్యాండ్ బాల్,వేసవి క్రీడాశిక్షణ శిబిరాన్ని ఎంఈఓ గుండేటి రామ చంద్రం, వెల్గటూర్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ ద్యావమహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సింహాచలం జగన్,ఓజ్జల మహే ష్, పోనగంటి అంజయ్యలతో కలిసి గురువారం ప్రారంభించారుదీనికి కోచ్ గా సీనియర్ క్రీడాకా రుడు జైనపురం సాయికుమార్ వ్యవహరిస్తున్నాడు.ఈ శిక్షణ శిబిరం మేనెల చివరివరకు ప్రతి రోజు ఉదయం 6:00 నుండి 8:00 గంటల వరకు సాయంత్రం 5:00 నుండి 7:00 గంటల వరకు నిర్వహించనున్నారు. గ్రామంలోని విద్యార్థులు ఈ శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునిందర్, సీనియర్ క్రీడాకారులు వనం అక్షయ్, జైనపురం నాగరాజు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పదోతరగతి ఫలితాల్లో శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ ప్రభంజనం



**చురకలు ప్రతినిది,మెట్ పల్లి, మే 01 :** రాష్ట్ర పదోతరగతి ఫలితాల్లో శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ ప్రభంజనం 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100.00 శాతం ఉత్తీర్ణత సాధించారు. లో 551 రక్షిత , 550 సశిదర్ , మధుశ్రీ 546, చందన 543 , అఖిల 541, విషిఖ 537, రుఫ్నా తుఫా 543 , విశుద్ధ 533, సిహెచ్ అఖిల 532, 17 విద్యార్థులు 500 పైగా మార్కులతో సాధించారు , అఫీయ 470, తో సహా 24 విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించార స్కూల్ యాజమాన్యం డైరెక్టర్ ప్రదీప్ గౌడ్ మరియు ప్రిన్సిపాల్ శ్రీరామ్ గౌడ్ మరియు తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందించారు , 100% ఫలితాలు రావడంలో కృషి చేసిన స్కూల్ యాజమాన్యం , ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## 139వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 01 :** పట్టణం లో 139వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ .వారితో పాటు హమాలీ సంఘం అధ్యక్షులు సోమిడి రాజయ్య,హమాలీ సంఘం సెక్రటరీ సంపత్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి యండి ఉస్మాన్,కోరే రాజ్ కుమార్,కార్మికులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-బుగ్గారం ఎంఈఓ వెంకటేశ్వర్లు**




**జగిత్యాల ప్రతినిధి మే 01 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాలను 6 నుండి 9 వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు కోరారు.బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం 15 రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ శిబిరంలో వివిధ అంశాలపై ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీ పురుషోత్తం, ఎంఐఎస్ రాజేష్ పాల్గొన్నారు.

# మెరుగైన జీవన ప్రమాణాలతో కార్మికులు జీవనం సాగించాలి

**-ప్రభుత్వాలు కార్మికులను భౌతికంగా వాడుకుంటున్నారు**
**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్రం విమర్శ**
**-జగిత్యాల లో ఘనంగా మే డే వేడుకలు**



**చురకలు ప్రతినిధి జగిత్యాల మే 02 :**
కార్మికులకు మెరుగైన జీవనం సాగాలంటే కనీస వేతనం అమలు కావాలని ఏ ఐ టీ యూ సీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డీ ముక్రం అన్నారు.గురువారం “మేడే” సందర్భంగా జగిత్యాల జిల్లా బీట్ బజార్ ఏ ఐ టీ యూ సీ కార్యాలయంలో జగిత్యాల టౌన్ ఇంచార్జి వెన్న మహేష్ తో కలిసి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎండి ముక్రమ్,వెన్న మహేష్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం వారి జీవిత ప్రయణాలు మెరుగు పరచడం కోసం నేటికీ పోరాటాలు చేయవలసి వస్తుందన్నారు. ప్రభుత్వాలు కార్మికులను భౌతికంగా వాడుకుంటున్నారే తప్ప మనుషులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు ఉచిత వైద్య సదుపాయాలు,ఉచిత విద్య కల్పిం చాలని కోరారు.“సమాన పనికి సమాన వేతనం” ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్రభుత్వాలు అమలు పరిచడం లేదనివారు విమర్శించారు.కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లోంచి 29 కార్మిక చట్టాలను సమూలంగా రద్దుచేసి, పెట్టుబడిదారులకు,కార్పోరేట్లకు,బడా వ్యాపారుస్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులను తెచ్చిందనీ ఆరోపిం చారు. కేంద్రం తెచ్చిన కోడ్ ల వల్ల కార్మికులకు 8 గంటల నుండి 12 గంటలకు పెంచి కార్మిక చట్టాలలో అనేక సవరణలు చేసి సమ్మె హక్కును తొలగించడం కనీస వేతనాల చట్టాన్ని పేమెంట్ ఆఫ్ వేజెస్ పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, నష్టపరిహార చట్టని నిర్వరం చేసి కార్మికులకు ఏ విధమైన హక్కులు లేకుండా కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై కన్నెర్ర చేసిందనీ ముక్రం,మహేష్లు పేర్కొన్నారు. హమాలీ,ఆటో,ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని చెయ్యాలనీ డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల ప్రమాద బీమా,60 సంవత్సరాల నిండిన ప్రతి కార్మికునికి 10 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు.అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందికి, ఐకెపి సిబ్బందికి, నెలకు 26 వేల జీతం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని సవరించి, జడ్పీ నిధులనుండి నేరుగా నెలకు 26 వేల జీతం ఇవ్వాలని,మేడే సందర్భంగా ప్రభుత్వాలకు కార్మికుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని ముక్రం, మహేష్లు తెలిపారు.ఈ మేడే కార్యక్రమంలో కార్మికులు ఎన్నం రాజగంగు,బీసీ సంఘం నాయకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, అంకం అనసూర్య, గుడిసెల రాధా, సత్తెక్క, పొన్నం రాజమల్లయ్య,మాడిశెట్టి కిరణ్, అల్తాఫ్, వెంకట్, రజాక్, చందు, సాజిత్, మోయిజ్, నారాయణ, అప్సర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాపనకు సిద్ధమైన శివాలయం

**-రత్నాల మడుగు పుష్కర ఘాట్ లో శివాలయం ఏర్పాటు**
**-గ్రామ అభివృద్ధి కమిటీ చొరవ దాతల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తి**
**-నేటి మొదలు మూడు రోజులపాటు ప్రతిష్టాపన ఉత్సవాలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని గోదవరి నది తిరం లోని రత్నాలమడుగు పుష్కర ఘాట్ లో వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారాన్ని తిసుకోని రుపాయలు 10 లక్షలతో శివలయం నిర్మాణం చేశారు.అలయం లో గణపతి,అన్నపూర్ణ దేవి, నాంగేంద్రుడు,సుర్యభగవనుడు,నంది, శివ లింగంతో పాటు గరుడప్రతిష్ఠపన లు చేయ్యన్నారు.శుక్రవారం మెదలుకోని అదివారం వరకు ఖానాపూర్ యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సంహ ముర్తి చార్యులు,అలయ అర్చకులు మంత్ర రాజం శ్రీనివాసచార్యులు,మంత్ర రాజం జానకి రామకృష్ణచార్యులు,మంత్రరాజం అరవింద్ కృష్ణ చార్యులుల అధ్వర్యంలో ఉత్సవాలు జరగన్నున్నాయి.ముడు రోజులపాటు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో 17 కులసంఘల సభ్యులు ,మహిళలు,భక్తులు పాల్గొన్ని ఉత్సవాలు ఘనంగా నిర్వహణ కోసం అన్ని ఎర్పాటు చేశారు.అలయం నిర్మాణం కోసం సహకారాన్ని అందించిన దాతలకు,పలువురు ప్రజాప్రతినిధులకు ఆహ్వాన ప్రతికలు అందచేసి ఉత్సవాల కు ఆహ్వానించారు.

**కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి....**

02/05/2025 శుక్రవారం ఉదయం అలయ సంపోక్షణ అలయం లో కోలువు దిర్చె గణపతి, అన్నపూర్ణ దేవి,నాంగేంద్రుడు,సుర్యభగవనుడు,నంది,శివలింగంతో పాటు గరుడప్రతిష్ఠపన చేసె విగ్రహలు గ్రామం లో ఉరేగింపు చేసి అలయ ప్రవేశ అనతం స్వస్తి పుణ్య వచనంతదితర పుజలు.03/05/2025 శనివారం స్వస్తి పుణ్యా వచనము, రక్షాబంధనము, అంకురారోపణము, యజ్ఞము,దేవతస్థాపిత పూజలు, కలిశా రోహణ,స్వామి వారి విగ్రహలకు పంచామృత అభిషేకాలు,అనతరం జలాధివాసము,ధాన్యాదివాసము, పుష్ప ఫలాదివాసా కార్యక్రమాలు జరగను న్నయి.04/05/2025 అదివారం కర్మణా పుణ్య ప్రవచనము, స్థాపితదేవత ఆరాధనలు,స్వామి వారి ముర్తులకు ప్రాణ ప్రతిష్ట మహొత్సవము, మూల మంత్ర మహొత్సవము, మంత్రస్థాపన ము, విగ్రహ స్థాపనము, దృష్టిబలి, యజ్ఞ పూర్ణాహుతి ,చోర్దాభిషేకము, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగము, కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాధ వితరణ కార్యక్రమం.పండిత ఆశీర్వచనం కార్యక్రమాలు జరగనున్నయి.

**శ్రీకృష్ణదేవరాల కాలంలోనే రత్నాలమడుగు....**

గోదావరి నది తీర ప్రాంతం లో రాముడు పనవాసం చేసిన సమయంలో ఈ ప్రాంతంలో సీతమ్మవారు వేసుకొన్న గుర్తులు, రాములవారు వనవాసం చేయగా గుట్టపైన పాదాలు మోపిన అడుగులు గుర్తులు సైతం ఈ ప్రాంతం లో ఉండటం గోదావరి నది ప్రవహం లో శమల పాయలో ఏడుపాయలుగా విభజించబడి వెలుతూ ఉన్న దృశ్యాలు, ఈ ప్రాంతంలో ప్రతినిత్యం పంటలు పండి రైతులకే కాక పలుగ్రామలకు గోదావరి నది సాగు నిరు వెళ్ళె గ్రామాల కు సైతం వంటలు విస్తృతంగా పండుతున్నాయి. ఈ ప్రాంత మహిమ తో గతంలోనే పుష్కర ఘాట్ ఏర్పాటు చేయబడి వేలాదిమంది ఈ ఘాట్లో పుణ్యాస్నాలను ఆచరించి మొక్కులు చెల్లించుకుంటున్నారు.వందల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతానికి రత్నాలమడుగుగా పేరు ఉంది. శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఈ పేరు వచ్చినట్లు కాలజ్ఞానం తెలిసిన సిద్ధాంతాలు, అర్చకులు చేపుతున్నారు.

**ప్రసిద్ధి చెందిన స్థలంలో ఆలయం ఏర్పాటు**

**చక్రపాణి నరసింహా మూర్తి చార్యులు యజ్ఞ అర్చకులు**

శ్రీకృష్ణదేవరాల కాలం నాటి నుండి రత్నాల మడుగు గా పేరొందిన ప్రాంతంలో గోదావరి నది ప్రవహించి ఏడుపాయలుగా విభజించబడిన ప్రాంతంలో గ్రామఅభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో శివాలయం ఏర్పాటు చేయడం జరిగింది. శివాలయం నిర్మాణంతో ఈ ప్రాంతానికి మరింత గుర్తింపు వచ్చింది. పుణ్య స్థానాలు ఆచరించి భక్తులు ఆలయాన్ని దర్శించుకోవాలి.

**దాతల సహకారంతో ఆలయ నిర్మాణం**

**ఎడపెల్లి గంగారెడ్డి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్**

రత్నాల మడుగు ప్రాంతంలో శివాలయం గ్రామస్తుల సహకారం, దాతల సహకారం నిర్మాణం చేశాం. అనాదిగా రత్నాలమడుగు ప్రాంతంలో ఆలయ నిర్మాణం చేయాలని పెద్దల సంకల్పంతో గుడి నిర్మాణం చేశాం. మూడు రోజుల పాటు ఉత్సవాలు చేస్తున్నాం. భక్తులు వివిధ గ్రామాల ప్రజలు ఉత్సవాలకు రావాలి.



## వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఏయంసి చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి



**చురకలు విలేకరి ఎండపల్లి మే 01 :** ఎండపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రౌండ్ లో వాలీబాల్, అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం రోజున వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి ప్రారంభించారు DYSO డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వాలీబాల్, అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాలు మే 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ శిబిరాన్ని మంజూరు చేసిన వట్టి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులు మంచి శిక్షణ తీసుకొని రానున్న రోజుల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరచాలని తెలిపారు ఈ సందర్భంగా డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ గారికి మరియు అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారంపల్లి కృష్ణారెడ్డి మారేపల్లి రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వాలీబాల్ కోచ్ బైకనీ కొమురయ్య అథ్లెటిక్స్ కోచ్ బైకని శివమణి సబ్బ సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, తల్లిదండ్రులకు సన్మానం








**చురకలు విలేకరి, జగిత్యాల, మే 1 :** ఇటీవలే విడుదలైన పది ఫలితాల్లో శ్రీ కృష్ణవేణి విద్యార్థులు జిల్లా స్థాయి టాపర్స్ గా నిలిచినందుకు గాను విద్యార్థులను ప్రిన్సిపాల్ జ్యోతి,కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, స్టాఫ్ విద్యార్థులను, పేరెంట్స్ ను గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా 580 మార్కులతో జిల్లాస్థాయిలో టాపర్ గా నిలిచిన ఎర్రోజు కీర్తన,560 తో మహేష్ కుమార్,541 కొండ హాని,536 మార్కులతో చిలుక శివాని రిషిత కుమారి 530 లు రికార్డులు సృష్టించారు. విద్యార్థులు ,పేరెంట్స్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్న శ్రీ కృష్ణవేణి యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పేరెంట్స్,ఉపాధ్యాయులు,శ్రీ కృష్ణవేణి యాజమాన్యం పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**చురకలు విలేకరి, బీర్ పూర్, మే 1 :** జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సమ్మర్ క్యాంప్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీర్ పూర్ లో మే 1నుండి 15 వరకు 15 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి ఎస్ నాగభూషణం తెలిపారు. ఈ క్యాంపు మండల పరిధిలోని ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్యాంప్ లో కోకో, వాలీబాల్, యోగా ఫైన్ ఆర్ట్స్, అథ్లెటిక్స్ పై శిక్షణ ఇస్తారని తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు మండలంలోని క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరన్నారు.మరిన్ని వివరాలకు బి.రాకేష్ పిఈటి (9177581372 ) బి. అంజయ్య పీడీ (9963382220) సంప్రదించగలరని కోరారు.

# సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**-ఉపాధ్యాయుల చొరవ అభినందనీయం**
**-ఎం ఈ ఓ కృష్ణహరి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 01 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలోనీ ఉపాధ్యాయులు విద్యార్థులువేసవి కాలంలో సమయం వృధా చేయకుండా సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేశారు. విద్యార్థులువేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేలా ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంనుమండల విద్యాధికారి జి.కృష్ణహరి ప్రారంభించారు. 40 రోజుల పాటు జరిగే ఈ వేసవికాల శిబిరంలో విద్యార్థులకు ఆంగ్లభాషలో స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్లం యొక్క ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌ల ద్వారా విద్యార్థులు ఆంగ్లంలో ప్రావీణ్యం సాధించాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. వేసవి సెలవుల్లో ఆటపాటలతో పాటు భవిష్యత్ కి ఉపయోగపడే ప్రత్యేక సామర్థ్యం కలిగేలా స్పోకెన్ ఇంగ్లీష్ ను తమ పిల్లలునేర్చుకొనే లా తల్లిదండ్రులు ప్రణాళికను రూపొందించి అందుకు తమ పిల్లలను తయారు చేయాలని ఉపాధ్యాయులు తెలిపారు. సాధరణంగా పట్టణ ప్రాంతాల్లో ప్రయివేట్ గా వేసవి శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తారని, గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థుల కోసం, సెలవులు వున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్ళాలనే సదుద్దేశ్యంతో ప్రత్యేకంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకుని విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అవకాశం కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను మండల విద్యాధికారి కృష్ణహరిఅభినందించారు.

# పురమళ్ళ శీనుని పార్టీ నుంచి బహిష్కరించాలి

**-మంత్రి పొన్నంపై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు**
**-కాంగ్రెస్ నేతల ప్రెస్ మీట్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 1 :** బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి రహమతు హుస్సేన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ...గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి నిస్వార్థంగా అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కాపాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ పై కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి పురమాల శీను తప్పుడు ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని బలహీనపరుస్తున్నాడు. ఇంతకుముందు గతంలో కూడా పొన్నంపై పరోక్షంగా విమర్శలు చేసి అదేవిధంగా మొన్న ఏఐసిసి ఇన్చార్జ్ పి విశ్వనాథన్ సమక్షంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఇష్టాను రీతిలో పొన్నంపై ఆరోపణలు చేసి సమావేశాన్ని గందర గోలానికి దారి తీసే విధంగా ప్రవర్తించిన పురముల శీను పై తక్షణమే పార్టీ వేటి వేయాలని డిమాండ్ చేశారు. మాలాంటి నిజమైన కార్యకర్తలు ఏ రోజు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా గాని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి వ్యతిరేకంగా గానీ ఏ రోజు కూడా ఎదురువెళ్లలేదు..కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నామినేటెడ్ పదవుల విషయంలో ఒకవైపు ఇంకా కసరత్తు చేస్తున్నప్పటికీ ఏదో మునిగిపోయిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గందర గోళానికి పురమళ్ళ శ్రీనివాస్ గురి చేస్తున్నారు.. కరీంనగర్ జిల్లాలోనే కాదు ఏ జిల్లాలో కూడా ఇప్పటివరకు నామినేటెడ్ పదవుల విషయం పూర్తి కాలేదు వీటన్నింటినీ పక్కన పెట్టి కేవలం వ్యక్తిగత ఎజెండా కోసం మాత్రమే వేదికల మీద పురముల శ్రీనివాస్ మాట్లాడుతున్న మాట నిజం కాదా? అసెంబ్లీ ఎన్నికల ముందు దొడ్డిదారిలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన పురముల శ్రీను గారికి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు గానీ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణలు గానీ తెలియవని కేవలం ఆయనతో పార్టీలో జాయిన్ అయిన కార్యకర్తలకు మాత్రమే పార్టీ నుంచి వచ్చే పథకాలకు సంబంధించిన నిధులు కేటాయిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సేవలందిస్తున్న ప్రతి కార్యకర్త నిర్లక్ష్యం చేస్తున్న మాట నిజం కాదా? కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కొత్తగా పార్టీలో చేరిన వారందరు ఎక్కడున్నారో ఒక్కసారి గుండె మీద చేయి తీసుకొని ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది... ఇలాంటి వారి వల్ల నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నష్టం జరుగుతుందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.. వార్తల్లో నిలవడమే ధ్యేయంగా మాట్లాడుతున్న పురమాల్ల ఇప్పటికైనా పునరాలోచించు కోవాలని హితువు పలికారు. ఈ సమావేశంలో నాయకులు మల్యాల సుజిత్ కుమార్, పురం రాజేశం, లింగం పల్లి బాబు, రామిడి రాజిరెడ్డి, పొన్నం శ్రీనివాస్ గౌడ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాగుల సతీష్, ముక్క భాస్కర్, కుంభాల రాజ్ కుమార్, మార్గరాజు, యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్, ఆడెపు సాగర్, అనరాసు కుమార్, లక్ష్మణ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 1 :** నగరంలోని 12వ డివిజన్ భగత్ నగర్ శాంతినగర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో.. నేడు కరీంనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను వారి క్యాంప్ ఆఫీసులో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. 12వ డివిజన్లో గల పార్కులో యోగా చేసుకునేందుకు తాత్కాలిక షెడ్డు నిర్మాణానికి అనుమతులు ఇప్పించాల్సిందిగా సొసైటీ సభ్యులు ఎమ్మెల్యే గంగుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గంగుల.. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయికి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాల్సిందిగా వారిని కోరారు.



సమస్యను పరిష్కరించి షెడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయవలసిందిగా వారికి లేఖను కూడ రాశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వాజ్పేయి స్పందించి. డివిజన్ వాసుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు నగర టిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రాములు, భగత్ నగర్ శాంతినగర్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తోట కోటేశ్వర్ పటేల్, ఉపాధ్యక్షులు రామానాయుడు, ప్రధాన కార్యదర్శి గూడ అశోక్ రెడ్డి, కోశాధికారి నల్లంగుల వీరయ్య, ముఖ్య సలహాదారు రామ్ నారాయణ, డివిజన్ వాసులు దీపక్ బాబు, హనుమాండ్ల రవీందర్ రెడ్డి, గూడపాటి రవీందర్ రెడ్డి, కే సారయ్య, సంపత్, అనిల్ రెడ్డి, రాంప్రసాద్, శ్రీనివాస్, మాధవ్, శంకర్, తోట సుగుణ గూడ సుధా -కిరణ్ రెడ్డి, శ్రీవాణి, మాడిశెట్టి ఉమా -గోపాల్, దీప్తి మాధవి, తోట రాజేశ్వరి, కళ్యాణి, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, కనక లక్ష్మీ, యశోద, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా మేడే వేడుకలు



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట మే 01 :** కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి పేటలో మే డే వేడుకలను కార్మికులు జరుపుకున్నారు .స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం వద్ద గ్రామయంచాయతి పరిశుధ్య కార్మిక సంఘం నాయకు లు,కార్మికులు,హమాలి సంఘం నేతలు,హమాలీలు ఎర్రజెండా ఎగుర వేశారు.కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని , శ్రమజీవుల కష్టానికి తగిన గుర్తింపు ఇచ్చి ప్రభుత్వాలు గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు హమాలీలు,మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీలకు ప్రశంస పత్రాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 01 :** జిల్లాలో గ్రూప్-1,గ్రూప్-3 2024 పరీక్షలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నోడల్ అధికారి అధనవు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ లకు టీజీపీ్స చైర్మన్ మహేందర్ రెడ్డి ఐపిఎస్., ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్ అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ లను అభినందించి వారికి ప్రశంస పత్రాలను అందజేసి భవిష్యత్తులో కూడా సమర్థవంతంగా విధులను నిర్వహించాలని కోరారు.

# విద్యార్థులకు ఘనంగా సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 01 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దుమాల హైస్కూల్లో చదివి జిల్లాస్థాయిలో ర్యాంకు సాధించిన 1 రామిండ్ల అర్పిత 574.2 బద్దిపడిగే నిక్షిత 509.3 రామిండ్ల పల్లవి 506. మరియు నర్మల గురుకుల పాఠశాలలో చదివిన ఖానాపురం నెలవంక 552 నలుగురు విద్యార్థినులను గురువారం ఘనంగా సన్మానించారు విద్యార్థినులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించడానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులు గంగయ్య సార్ ను సన్మానించారు.సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం దుమాల గ్రామానికి చెందిన అర్పిత పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తీర్ణత సాధించి 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో టాపర్గా నిలిచినందున సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అర్పితకు వాళ్ళ తల్లిదండ్రులు రామిండ్ల బాబు రాజమణి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎండి షాదుల్, సహా ఫౌండేషన్ అధ్యక్షులు లద్దునూరి వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఘనగోని సంతోష్, దుబ్బాక సతీష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్ల సందీప్, బిఆర్ఎస్ మాజీ జడ్పీ జిల్లా కోఆప్షన్ ఎండి చాంద్ పాషా, కోలా బాబు రెడ్డి అజీజ్ శరవీంద్ చెట్కూరి రాజు భాస్కర్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కులగణనతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం

**-తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 1 :** కరీంనగర్-కేంద్ర ప్రభుత్వం కులగననకు త్వరలో చేపట్టబోతున్నా మని ప్రకటించడం హర్షనీయమని కులగనలతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం అన్నారు. కరీంనగర్లో వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకొన్న నిర్ణయం పట్ల సర్వత్ర తెలంగాణ పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. స్వాతం త్రం అనంతరం ఇప్పటివరకు కుల గణన సర్వే జరగలేదని, అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా కులగనన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం గణన అనేది కేంద్ర జాబితాలోని 69 అంశంగా పేర్కొనడం జరిగిందన్నారు. జనాభా లెక్కలతో పాటే వివరాల సేకరణ చేపట్టాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని కులాల ప్రజలకు ప్రాతినిథ్యం కల్పించే అవకాశం ఏర్పడుతుందన్నారు.అన్ని వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా కులగణనతో ఎంతో దోహదపడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వోల్లాల కృష్ణహరి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శి మార్త ప్రకాష్, జిల్లా నాయకులు అలుస భద్రయ్య, స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, మెతుకు గోపికృష్ణ, వోడ్నాల రవీందర్ తదితరులున్నారు.

# కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 1 :** గోదావరిఖని గౌతమ్ నగర్ లో నివాసం ఉంటున్నా నిరుపేద కుటుంబానికి చెందిన మల్లమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మల్లవ్వకు వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో, గడవేన సదానంద సునీత దంపతుల పెళ్లి రోజు సందర్భంగా 25 కేజీల రైస్ బ్యాగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటూ కొన్ని నెలల నుండి కిడ్నీ వ్యాధితో బాధపడు తూ వైద్యం చేపించుకునే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న మల్లవ్వకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదానందం సునీత పెళ్లి రోజు సందర్భంగా వారి వంతు సహాయం గా 25 కేజీల రైస్ బ్యాగ్ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. దాతలు ఇంకా ఎవరైనా ఉంటే మల్లవ్వకు వైద్య ఖర్చులకోసం సహాయ సహకారాలు అందించాలని సురభి శ్రీధర్ దాతలను కోరారు.ఈ కార్యక్ర మంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్,వేముల రమేష్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తూము నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బీరప్ప ఉత్సవాలు

**- తొమ్మిది రోజుల పాటు కొనసాగిన వేడుకలు**
**- నేటితో జూలపల్లిలో ముగిసిన బీరప్ప పండుగ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, మే 1 :** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గత తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న బీరప్ప ఉత్సవ వేడుకలు గురువారం ఎట్టి ముల్లల కార్యక్రమంతో ముగిసింది. ఈ తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజు ఓ సరికొత్త కార్యక్రమంతో ఈ బీరప్ప పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా గొల్ల కురుమలు బీర్ల పూజారులతో నిర్వహించడం జరిగింది. గత నెల 23 న స్థానిక బీరప్ప ఆలయంలో పాలు, నెయ్యి కార్యక్రమంతో ప్రారంభించినారు. అదే రోజు ఆ గ్రామంలోని అన్ని దేవాలయాల్లో దేవతా మూర్తులకు జాలాభిషేకం నిర్వహించారు. ఆ తదుపరి పోచమ్మ బోనాలు, శివ లింగాలు గొల్ల కురుమలు దాయటం, వాటిని బీర్ల పూజారులు వెలికితీసే కార్యక్రమంలో భాగంగా బీర్ల పూజారులు డోలు వాయిద్యాల నడుమ వీరగోలలతో కటార్ (కత్తి) లతో చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే రోజు ఈ వేడుకల్లో గంగ బోనం, ఎదురు బోనాలాతో గొల్ల కురుమల జన సందోహం మధ్య ఈ వేడుక మరింత ఆకర్షనీయంగా సాగింది. అనంతరం గొల్ల కురుమ ఆడపడుచులు సుంకు బియ్యం కార్యక్రమంతో పాటు బీర్ల పూజారులు పలు వేషాదారణాలతో బీరప్ప కథ నిర్వహించారు. అలాగే గొల్ల కురుమల ఇండ్లలో పోసిన బీరప్ప బోనాల నడుమ గొర్రెపిల్లను బీర్ల పూజారుల విన్యాసాల మధ్య గావు పట్టే కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. బీరప్ప గుడి వద్ద గల గొర్ల మంద వద్ద గొర్రె పిల్ల గావు కార్యక్రమం, నాగేల్లి బోనాలు, నాగేల్లి పట్నాలు, బీరప్ప వేషంతో పాటు అక్క మహాంకాళి, భార్య కామారతి వేషాధారణాల్లో బీర్ల పూజారులకు బీరప్ప గుడి వద్ద ఒడి గొల్ల కురుమల ఆడపడుచులు ఒడి బియ్యం నింపే కార్యక్రమంతో పాటు బీరప్ప కథ వీక్షించేందుకు వందల సంఖ్యలో గొల్ల కురుమల కులబాంధావులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరి గట్టంగా బీరప్ప ఆలయం వద్ద బీర్ల పూజారుల వివిధ వేషాధారణాల మధ్య ఎట్టి ముల్లల కార్యక్రమంతో బీరప్ప ఉత్సవ వేడుక ముగిసింది.

# కోర్టు ప్రాంగణంలో మే డే ఉత్సవాలు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 1 :** మంథని కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు గురువారం నిర్వహించారు.ఈ సంద్భంగ సీనియర్ సివిల్ జడ్జీ శ్రీ మతి వి. భవాని మాట్లాడుతూ కార్మికుల హక్కుల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థ పై ఉన్నందున అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పల్ జూనియర్ సివిల్ జడ్జీ శ్రీ కీర్తి సింహ,ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి శ్రీమతి బి. అనురాద,బార్ అసోషియేషన్ అధ్యక్షులు కర్నె హరిబాబు, ఉపాధ్యక్షులు రఘోత్తం రెడ్డి,ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి,ఎపిపి సందీప్,ఎజీపి బి.ఆంజనేయులు,సహాయ కార్మిక సంక్షేమ అధికారి రవీందర్,న్యాయ వాదులు,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో పెరిగిన ఉత్తీర్ణత శాతం

**-ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 96.69**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 1 :** గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో ఈ ఏడాది పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గత సంవత్సరం కంటే 1.79 శాతం అధికంగా నమోదయింది.జిల్లా విద్యాధికారి కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఏడాది ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కలిపి మొత్తం 12,508 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 12245 మంది ఉత్తీర్ణత సాధించారు. 263 మంది ఫెయిలయ్యారు. ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం 97.89 గా ఉంది. గత ఏడాది 431 మంది ఫెయిల్ అవ్వగా 96.56 శాతం ఉత్తీర్ణత నమోదయింది.ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఈసారి అధికంగా ఉంది. ఈ ఏడాది 6200 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి పరీక్ష రాయగా 5995 మంది ఉత్తీర్ణత సాధించారు. 205 మంది ఫెయిలయ్యారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 96.69 నమోదయింది. గత ఏడాది 325 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఫెయిల్ అవ్వగా ఉత్తీర్ణత శాతం 94.90గా ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 1.79 అధిక శాతం ఉత్తీర్ణత నమోదయింది.

# ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేఖరి వీణవంక మే 01 :** వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలో యువజన క్రీడాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు.కోచ్ కర్రె నాని యాదవ్ మాట్లాడుతూ.. మే 1 నుండి మే 31 వరకు మల్లారెడ్డిపల్లి పాఠశాల మైదానంలో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు క్రీడా శిక్షణ కొనసాగుతుంది. ఆసక్తి గల 14 సంవత్సరాలు లోపు బాలురు బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో సీనియర్ జర్నలిస్ట్ పెళ్లిరోజు వేడుకలు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 1 :** కమాన్ పూర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ పెళ్లిరోజు వేడుకలు గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో మంథనిలో డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యుల మధ్య ఘనంగా జరిగాయి. పెళ్లిరోజు సందర్భంగా జబ్బార్ ఖాన్ కేక్ కట్ చేశారు. అనంతరం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జబ్బార్ ఖాన్ కు పెళ్లిరోజు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కార్యదర్శి మోత్కూరి శ్రీనివాస్ మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు విజయ్, గడిపల్లి అజయ్ మహావాది సతీష్ తూర్పాటి రాము విజయ్ తోపాటు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రు రమ, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, నాయకులు ఇనగంటి రామారావు, పీట్ల గోపాల్, చొప్పరి శేఖర్, కొత్త శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతులను దగా చేస్తున్న దళారులు

**-చెప్పేది ఓ రేటు ఇచ్చేది మరో రేటు**
**-జగిత్యాల మామిడి మార్కెట్లో మామిడి రైతుల ఆందోళన**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 1 :** మామిడి రైతులను దళారులు దగా చేస్తున్నారు. వేలంపాటలో పలికిన రేటు కాకుండా గ్రేడింగ్, నాణ్యత లేదంటూ సాకులు చెబుతూ మామిడి రైతులను నట్టేటా ముంచుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మామిడి కొనుగోళ్లపై కేవలం 4శాతం కమీషన్ తీసుకోవాల్సి ఉండగా, సదరు కమిషన్ ఏజెంట్లు 10 శాతం వరకు కమిషన్లు తీసుకుంటు న్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మామిడి కాయలు కొనుగోలు చేసిన తర్వాత కమిషన్ ఏజెంట్ మార్కెట్ కమిటి సిబ్బందికి తక్ పట్టి ఇవ్వాల్సి ఉండగా, కేవలం తెల్ల చిట్టీలపై రాసి రైతులను మోసం చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. మామిడి కాయలు కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లించాల్సి ఉండగా, వారం దాటిన రైతులకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు గురి చేస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మామిడి మార్కెట్లో వేలంపాటలో కొనుగోలు చేసిన ధర చెల్లించకుండా కుంటిసాకు చెబుతూ రైతులను దగా చేస్తూ కమిషన్ ఏజెంట్లు తక్కువ ధర చెల్లించడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన దిగారు. మామిడి మార్కెట్లో జరుగుతున్న అక్రమాలపై ఇటీవలే మాజీ మంత్రి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా, ఇటీవలే జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మామిడి మార్కెట్ను సందర్శించి రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అయితే మార్కెటింగ్ శాఖ అధికారులు మాత్రం తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తూ,కమిషన్ ఏజెంట్లకు వత్తాసు పలుకుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 1 :** దేశవ్యాప్తంగా బీసీ కుల గణన నిర్వహించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, మెట్పల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు బొడ్ల రమేష్ నేతృత్వంలో మెట్పల్లి బీజేపీ కార్యాలయంలో ప్రధానమంత్రి మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు మాట్లాడుతూ బీసీల హక్కులను గుర్తించి చిత్తశుద్ధితో తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రజల నుంచి అభినందనలు అందుకుంటోందని, అన్ని వర్గాల పట్ల సమాన దృష్టికోణం కలిగిన నాయకుడు నరేంద్ర మోదీనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదా శివం, జిల్లా నాయకులు చింతల శ్రీకర్ గౌడ్, నాయకులు సుంకే అశోక్, చెట్ల పెల్లి సత్యనారాయణ గౌడ్, గడ్డం రాజిరెడ్డి రవి, శివారెడ్డి, జుంగుల అనిల్ గౌడ్, పుల్ల సౌజన్య, బొడ్ల నరేష్, గోపవేని రమేష్ యాదవ్, పాంపట్టి ఆనంద్, జెట్టి రూపేష్, కోయిల్ కర్ లింగేశ్వర్, తల్లోజు భాస్కర్, కాదస్తు శ్రీనివాస్, ముక్క నరేష్, తోగిటి రమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేపట్టాలని రైతుల ధర్నా



**చురకలు విలేకరి, రాయికల్, మే1 :** కల్లాల్లో దాన్యం పోసి 20 రోజులు గడుస్తున్న తూకం వేయలేదని రోడ్డుపై బైఠాయించి రైతులు ధర్నా చేసిన సంఘటన రాయికల్ మండలం అయోధ్య గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం మండలంలోని వీరాపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసిన తూకం వేయలేదని అయోధ్య జగిత్యాల ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన తెలిపారు. ఉప్పు మడుగు సొసైటీ, సంబంధిత సీఈఓ నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోలు జాప్యం ఏర్పడిందని మండిపడ్డారు.విషయం తెలుసుకున్న తహసిల్దార్ ఖయ్యూం, ఎస్సై సుధీర్ సంఘటన స్థలానికి చేరుకొని జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఉన్నత అధికారులతో మాట్లాడి కొను గోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేపట్టేలా చర్యలు చేపట్టనున్నట్లు రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్ సీనియర్ నాయకులు లావుడ్యా సురేంధర్ నాయక్,మాజీ సర్పంచ్ దిండిగాల రామస్వామి గౌడ్, సుందరగిరి గంగాధర్ గౌడ్,సోమ వెంకటేష్,చెట్లపెల్లి అంజన్న,చెదల్ రమేష్ బాబు, మహిపాల్, బొలిశెట్టి ముత్యాలు, దుంపల స్వామిరెడ్డి, సోమ రాజు, అత్తినేని గంగరాజం, రాములు గౌడ్, మల్ల గౌడ్, మాలిక్, గంగామియా, ఇస్మాయిల్, నన్నేమియా, సుమన్ గౌడ్, నర్సారెడ్డి, నరేష్, కమ్మరి అంజయ్య, రాములు గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన విప్



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 1 :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న నేరెళ్ళ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లుకు పంపించి రైతులకి ఎటువంటి ఇబ్బందీ కలుగకుండా చూడాలని పేర్కొన్నారు. రైతులు 17శాతం తేమతో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకవచ్చి మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ ఏ రూ.2320, సాధారణ రకం రూ.2300 పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘం ఉపాధ్యక్షులు షేర్ల రాజేశం, డైరెక్టర్లు జాజాల లక్ష్మీ, మార్కెట్ కమిటీ , వైస్ చైర్మన్ సంగ నర్సింలు,డైరెక్టర్లు మెరుగు పరుశరామ్, తోట్ల రాజన్న,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వేముల రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాసరపు బాలగౌడ్ మరియు నాయకులు, చిలుమల లక్ష్మణ్, పురంశెట్టి మల్లేశం, పలిగిరి సత్యం, కసారపు రాజ గౌడ్, జాజాల రమేష్, పూరంశెట్టి రాజయ్య,పాల గణేష్, అక్కినపెల్లి బాబు కుమారు, జజాల శంకర్, పూరంశెట్టి సుధాకర్,రైతులు, మండల వ్యవసాయ అధికారి రాజు కుమారు ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు, సహకార సంఘం సిఈఓ అయ్యోరి రాజేష్ పాల్గొన్నారు.

## వెల్గటూర్, పైడిపల్లిలో మేడే ఉత్సవాలు




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 01 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలకేంద్రంతోపాటు పైడిపల్లి గ్రామంలోగురువారంమేడే ఉత్స వాలను ఘనంగానిర్వహించారు.139వ మేడే వార్షికోత్సవం పుర స్కరించుకొనిపైడిపల్లి, వెల్గటూర్లో ఏఐటీయూసీ మేడే జెండా ఆవిష్కరణగావించారు.ఎనిమిది గంటల పని దినాలను వెంట నే అమలు చేయాలని,కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కార్మి కులు డిమాండ్ చేశారు.ఈకార్య క్రమంలో గ్రామ పంచాయితీ, హమాలి కార్మికులు,పైడిపల్లిలో సిపిఐ నాయకులు దుద్దేల మల్లేష్,వెల్గటూర్లో కాంగ్రెస్నాయకులు,కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## సింగపూర్లో మే డే వేడుకలు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 1 :** తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం సందర్భంగా సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ సింగపూర్ లో పనిచేస్తున్న తెలంగాణ, ఇతర కార్మికులకు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగపూర్ లో మల్టీనేషనల్ కంపెనీలో పని చేస్తున్న అందరికీ దాదాపు 200 మంది కార్మికులకు పండ్లు, శీతల పానీయాలు అందజేశారు. సహకరించిన చెట్టిపల్లి మహేష్ కు తెలంగాణ కల్చరల్ సొసైటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల, కోశాధికారి నంగునూరి వెంకట రమణ , సొసైటీ ఉపాధ్యక్షులు బసిక ప్రశాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, జూలూరి సంతోష్ కుమార్ ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొడ్ల రోజా రమణి, నడికట్ల భాస్కర్, శశిధర్ రెడ్డి, రవి కృష్ణ విజాపూర్,సంతోష్ వర్మ మాదారపు, కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్ ఆవుల, పెరుకు శివ రామ్ ప్రసాద్, రవి చైతన్య మైసా, భాస్కర్ రావు పులిగిళ్ల, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి, రావుల సుగుణాకర్ రెడ్డి, చల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నీలగిరి పెద్దమ్మను దర్శించుకున్న జువ్వాడి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 1 :** మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ నీలగిరి పెద్దమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల కోసం మెట్ పల్లి పట్టణంలో అద్ధకం కార్యక్రమాన్ని గురువారం అనంతరం ఎదుర్కోలు కార్యక్రమం ప్రారంభించారు. సాంప్రదాయబద్ధంగా మెట్ పల్లి పట్టణంలో పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా ముత్యంపేట గ్రామ వరకు అమ్మవారిని తీసుకెళ్లి ఘనంగా జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ జాతరలో గురువారం పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేష్, గాజ రాజరెడ్డి, పోట్ట రాజేశ్వర్, దాసరి బాబు, విజయ్, సోమిడి శివ, సంఘ నాయకులు తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ఏలాంటి అవకతవలు లేకుండా చూడాలి

## -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 1 :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.మెట్ పల్లి మండలం కొండ్రీకర్ల,వేంపేట్ గ్రామాల్లో పిఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలనీ కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించి ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు, లారీ ట్రక్ సెట్ తప్పనిసరిగా ఎంట్రీ చేయాలన్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఎంత ధాన్యం వస్తుందనీ ఒక్కో లారీలో ఎన్ని బస్తాలు అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలి అని సూచించారు. ధాన్యం సెంటర్లలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, నీటి సదుపాయం, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డివిజనల్ అధికారి శ్రీనివాస్, డిఆర్డిఓ రఘువరన్ తాసిల్దార్ శ్రీనివాస్, డిటి శ్రీనివాస్, సంబంధిత అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 1 :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గురువారం కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో భవనిర్మాణ కార్మిక సంఘం జెండా, మార్కెట్ యార్డులో ఎర్రజెండాలు జెండాను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను తీసుకొచ్చిందన్నారు. రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం చేస్తామని పార్లమెంట్లో హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి కేంద్రం తన పెత్తనాన్ని కొనసాగిస్తుందన్నారు. వ్యవసాయ కార్మికులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు తగ్గిస్తూ నిర్వీర్యానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ,కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించడం కోసం ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ. చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సి పి ఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు జి తిరుపతి నాయక్, మహిపాల్ నాయక్, సి పి ఎం టౌన్ నాయకులు యెల్ల పోచన్న, బిల్డింగ్ వర్కర్స్ సంఘ జిల్లా నాయకులు కుంచం శంకర్, తునికి శ్యామ్, లక్ష్మినారాయణ, ఎం.డి. వాజీద్, హమాలీ సంఘము నాయకులు ఎర్ర సాయిలు, మల్లయ్య, ఎం డి. షరీఫ్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రతా వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 1 :** కార్మికుల దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలోని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్ ను జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యుత్ వినియోగదారుడు విద్యుత్ ప్రమాదాల నుండి భద్రతగా ఉండటం, జగిత్యాలను విద్యుత్ ప్రమాదాల రహిత జిల్లాగా చూడటమే ముఖ్య లక్ష్యం అని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తెలుపుతూ ఎవరు కూడా తడి చేతులతో ఎలాంటి విద్యుత్ పరికరాలు తాకవద్దని , ఇండ్లల్లో ఇనుప వైర్లు దండాలుగా వాడవద్దని , ఇనుప విద్యుత్ పరికరాలు ఏవీ కూడా డైరెక్ట్ చేతితో ఎట్టి పరిస్థితుల్లో తాకవద్దని , రైతులు తమ స్టార్టర్ డబ్బాలు కేవలం ప్లాస్టిక్ వి మాత్రమే వాడాలని, విద్యుత్ ఉద్యోగులు అందరూ ఫీల్డు లో పనిచేసేపుడు సేఫ్టీ రాడ్డు, గ్లౌస్ తప్పక వాడాలని పలు భద్రత సూచనలు చేశారు. ఎటువంటి విద్యుత్ సంబంధిత సమస్యలకైన 1912 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేఫ్టీ ఆఫీసర్, డిఈ టెక్నికల్ గంగారాం, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల బాలికలను సత్కరించిన ఎమ్మెల్యే దంపతులు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 01 :** టెన్త్ లో అత్యధిక మార్కులు సాధించిన మానకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీబా పూలే గురుకుల పాఠశాల బాలికలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వీట్లు తినిపించి శాలువాలతో సత్కరించారు.అత్యధిక మార్కులు సాధించిన ఎస్.చందన(580 మార్కులు), ఈ.సుప్రియ (571), ఎ.అలేఖ్య(568), ఈ. హర్షిత (566), కె.హర్షిత (566), కె.మాన్విత (563)లు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, డాక్టర్ అనురాధ వారిని అభినందించారు.అంతే కాకుండా ఈ సందర్భంగా ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున నగదు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఏకాగ్రత, పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇష్టంగా చదివితే కష్టమనిపించదని, చదవుల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఆర్సీఏ ఎం.అంజలి, ప్రిన్సిపాల్ జె.లావణ్య, ఉపాధ్యాయులు సిహెచ్ సునిత, ఆర్ మమత, ఎ.ఉమామహేశ్వరి, ఆర్ కృష్ణవేణి, జి.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## చిరుతల రామాయణ నాటకం

# తిలకించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 01 :** ధర్మపరిపాలనాధ్యక్షుడు, లోకాభిరాముడు,శ్రీ సీతారాముల చరిత్రను బావితరాలకు అందించడంతో పాటు, ఆధ్యాత్మికంగా ప్రజలను చైతన్యవంతం చేసే చిరుతల రామాయణం నాటకాన్ని ప్రదర్శిస్తూ రామాయణంలోని పాత్రల్లో నటించి తమ గానా మృతంతో ప్రజలను రంజింప జేస్తున్న గ్రామ కళాకారులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్అభినందించారు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామ కళాకారులు ప్రదర్శిస్తున్న చిరుతల రామాయణం నాటకాన్ని బుధవారం రాత్రి ఆయన తిలకించారు.గ్రామీణ కలలు అంతరించి పోతున్న రోజుల్లో తిరిగి వాటికి ప్రాణం పోసే విదంగా గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్ర మాల ద్వారా ఆధ్యాత్మికం తో పాటు నీతి,ధర్మం, క్రమశిక్షణను ప్రజలు అలవర్చుకునే అవకాశం ఉందని అడ్లూరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ తిరుపతి, నాయకులు మంజుల, సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుని కుటుంబానికి చేయూత



**చురకలు విలేకరి, ఎండపల్లి, మే 1 :** ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లగా దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని తలంచి తమతో పాటు చదువుకున్న బాల్యమిత్రునికి 2002 ఎసెస్సి బ్యాచ్ మిత్రులు గురువారం వారి కూతురు పేరుమీద 58 వేల రూపాయల ఎల్ఐసి ఫిక్సెడ్ బాండ్ ను , మరో 5 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతదేహాన్ని తీసుకురావడానికి స్థానిక ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం అందించాలని, మృతుని భార్యకు ప్రభుత్వ విభాగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం అందించాలని, పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కోదురుపాక సతీష్, సంకెనపల్లి నిమ్మ దేవేందర్, నిమ్మ సుమన్,వడకాపురం అశోక్, సతీష్,గంటయి రమ,దాసరి రజిత, సునీత,విజయలక్ష్మి ,సత్యవతి , స్రవంతి, శ్రీదేవి గుండేటి, మహేందర్ బూట్ల రమేష్, బూట్ల శ్రీనివాస్, సిరిపురం రాజేందర్ ,పోతు లక్ష్మణ్, గొల్లె ప్రశాంత్ ,ఎండి మైనుద్దీన్, మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేడే కోటిలింగాలలో శివపార్వతుల కళ్యాణం




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 01 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలో ప్రతి యేట వైశాఖ శుద్ధ పంచమి శంకర జయంతినాడు నిర్వహిం చే శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి కళ్యాణం శుక్రవారం జరిపించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.శివ పార్వతుల కళ్యాణం పుర స్కరించుకొని గురువారం ఉదయం నుండే కోటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి.భక్తులు ఎక్కువ సంఖ్యలో స్వామి వారి కళ్యాణం వీక్షించడానికి చలువ పందిళ్ళు, స్వామివారి పెళ్లి మండపం ఏర్పాటు చేస్తున్నారు. ఎండలు మండిపోతుండడంతో భక్తులకు ఇబ్బంది కలగ కుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.